
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# యోగ..అమోఘ





కన్హా శాంతి వనంలో యోగాసనాలు వేస్తున్న అగ్నివీర్ సభ్యులు

## ఏకకాలంలో తెలుగు సహా 25 భాషల్లో కామన్ యోగా ప్రోటోకాల్

## కన్హా మెడిటేషన్ హాల్‌లో యోగాసనాలు వేసిన 300 మంది అగ్నివీరులు

## ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో 'హార్ట్‌ఫుల్‌నెస్'కు చోటు

**నందిగామ, జూన్ 21, ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కీర్తి కిరీటంలో మరో అంతర్జాతీయ మైలురాయి చేరింది. హైదరాబాద్ శివార్లలోని హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ గ్లోబల్ హెడ్‌క్వార్టర్స్ కన్హా శాంతి వనం వేదికగా సరికొత్త ప్రపంచ రికార్డు నమోదైంది. ఒకే సమయంలో అత్యధిక భాషల్లో యోగా సెషన్‌ను విజయవంతంగా లైవ్ స్ట్రీమింగ్ చేసినందుకు గానూ ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఈ ఘనత చోటు దక్కించుకుంది.

**భాషల సరిహద్దులు దాటిన యోగా**

కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సిఫార్సు చేసిన 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌ను ఆధారం చేసుకుని ఈ రికార్డును నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ కాలమానాలను సమన్వయం చేస్తూ.. తెలుగు సహా 13 భారతీయ భాషలు, అలాగే 12 అంతర్జాతీయ భాషల్లో (మొత్తం 25 భాషల్లో) ఏకకాలంలో 13 స్ట్రీమింగ్‌ల ద్వారా ఈ యోగా శిక్షణను ప్రత్యక్ష ప్రసారం చేశారు. భాషా, సాంస్కృతిక భేదాలను అధిగమించి ప్రపంచాన్ని ఏకం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది.

**అగ్నివీరుల భాగస్వామ్యం అధికారిక గుర్తింపు**

కన్హా శాంతి వనంలో జరిగిన ఈ చారిత్రాత్మక వేడుకలో సుమారు 300 మంది అగ్నివీరులతో పాటు దేశ విదేశాల నుంచి వచ్చిన వేలాది మంది ప్రతినిధులు భౌతికంగా, లక్షలాది మంది వర్చువల్‌గా పాల్గొన్నారు. ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారిక ప్రతినిధి డాక్టర్ వసుధా రాణి ఈ రికార్డును క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారికంగా ధృవీకరించారు. అనంతరం హార్ట్‌ఫుల్‌నెస్ ప్రతినిధులకు రికార్డు పత్రాలను అందజేశారు.





హార్ట్‌ఫుల్‌నెస్ మార్గదర్శి దాజీ బృందానికి గుర్తింపు ధృవపత్రాన్ని అందజేస్తున్న ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ న్యాయనిర్ణేత డాక్టర్ వసుధా రాణి

**ఆసనాల నుంచి అంతర్గత ప్రశాంతత వైపు..**

ప్రపంచ రికార్డు ప్రకటన అనంతరం హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ గైడ్ కమలేష్ డి పటేల్ (దాజీ) ప్రత్యేక హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన సెషన్‌తో ఈ వేడుకలను ముగించారు. ఈ సందర్భంగా దాజీ మాట్లాడుతూ.. యోగా అంటే కేవలం శరీరాన్ని వంచే ఆసనాలు మాత్రమే కాదు. అది అంతర్గత చైతన్యాన్ని, మనసులను అనుసంధానించే ఒక అద్భుత ప్రక్రియ. 25 భాషల్లో ఒకేసారి యోగా ప్రసారం కావడం అనేది విశ్వవ్యాప్త ఐక్యతకు నిదర్శనం అని పేర్కొన్నారు.









ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

# ప్రభుత్వ ఆసుపత్రి పేదోడి దేవాలయం

### రోగులకు మెరుగైన వైద్య అందించాలి- ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తాండూరు, జూన్ 21, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రి పేదోడికి దేవాలయం వంటిదని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం తాండూరు పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రితో పాటు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పలు విభాగాలను సదర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను ఆప్యాయంగా పలకరించారు. ఆసుపత్రి ఎలా ఉంది.. వైద్య సేవలు సక్రమంగా అందిస్తున్నారా.. భోజనం పెడుతున్నారా.. అంటూ అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని అన్నారు. అంతకు ముందు ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను, పలు రికార్డులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బందితో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ ఛైర్‌పర్సన్ పట్లోళ్ల నిరజ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింలు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అబ్దుల్ రజాక్, ఆసుపత్రి సూపరిండెంట్ వినయ్‌కుమార్, వైద్యులు, సిబ్బంది, పార్టీ నాయకులు ఉన్నారు.



జెన్నీని సత్కరిస్తున్న తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ

## సినీ నటుడు జెన్నీకి ఘన సత్కారం

**చిక్కడపల్లి , జూన్ 21 ప్రభాతవార్త :** కళాకారులే కాకుండా సాధారణ ప్రజలు కూడా కళలను ఆస్వాదించడం మానవ సహజ స్వభావమని తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ అన్నారు. మిమిక్రీ, మ్యాజిక్, మైమ్ కళలు ప్రధానంగా వినోదాన్ని అందించినప్పటికీ, ఆయా కళాకారులు సామాజిక బాధ్యతతో కూడిన సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై గానసభ, ఆనందలహరి, హైదరాబాద్ మ్యాజిషియన్స్, భవిరి ఆర్ట్స్, మావా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న త్రీఎం సప్తాహంలో భాగంగా ప్రముఖ సినీ నటుడు, మైమ్ కళాకారుడు జెన్నీ 81వ జన్మదినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన నాయుడు సత్యనారాయణ, నటులు అశోక్ కుమార్, మానిక్, గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి, వంశీ రామరాజు, ప్రముఖ వ్యాఖ్యాత భార్గవి, డబ్బింగ్ కళాకారుడు ఆర్‌సీఎం రాజు తదితరులతో కలిసి సినీ నటుడు జెన్నీని సత్కరించారు. ఈ సందర్భంగా నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ సినీ నటుడిగా జెన్నీ తన హాస్య నటనతో తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారని అభినందించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి, బాలల సాహిత్య రచయిత చొక్కాపు వెంకట రమణ, వంశీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజు, నటులు అశోక్ కుమార్, మానిక్, మల్లాది భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎంవిబిఆర్‌వై పథకంలో కార్మిక హిత సంస్కరణలు

**చిక్కడపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకాన్ని స్వాగతిస్తున్నప్పటికీ, కాంట్రాక్ట్, పేద మరియు కార్మిక వర్గాల ప్రయోజనాల పరిరక్షణకు అవసరమైన సంస్కరణలు, భద్రతా చర్యలు చేపట్టాలని అఖిల భారతీయ ఠేకా మజ్దూర్ మహాసంఘ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఆదివారం జరిగిన సమావేశంలో బిఎంఎస్ అనుబంధ మహా సంఘ్ ప్రధాన కార్యదర్శి సచిన్ మెంగాలే, తెలంగాణ ప్రాంతీయ ఈపీఎఫ్ కమిటీ సభ్యుడు కె.వి. రాధాకృష్ణన్ సంయుక్తంగా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవియా, కార్మిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి, కేంద్ర భవిష్యనిధి కమిషనర్ (సీపీఎఫ్‌సీ), సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీఈపీఎఫ్) ఛైర్మన్‌లకు విజ్ఞప్తి చేశారు.

# లక్షలు విలువైన ఇసుక.. రహస్య వేలం!

★ కార్యాలయ సిబ్బందికి సమాచారం లేకుండా వేలం ★ రూ.4లక్షల విలువ చేసే లోడు రూ.36 వేలకే ధారాదత్తం ★ ప్రభుత్వ ఖజానాకు గండి ★ పట్టా పాస్‌బుక్‌ల పేరుతోనూ నిలువు దోపిడీ ★ ముడుపులు అందితే ఆగమేఘాల మీద క్లియరెన్స్ ★ లేదంటే కొర్రీలతో పేద రైతులకు ముప్పతిప్పలు ★ సస్పెండ్ చేయాలని ప్రజా సంఘాల డిమాండ్

తహసీల్దార్ ఆఫీసులో ఓ క్షేత్రస్థాయి అధికారి లీలలు



యాలాల పిఎస్‌లో ఇసుక తరలిస్తున్న యంత్రాలు

**యాలాల, జూన్ 21, ప్రభాతవార్త :** ప్రజలకు సేవ చేయాల్సిన ఆ ప్రభుత్వ కార్యాలయం ఓ కీలక అధికారి పుణ్యమా అని అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఈ దందా జరిగేది ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు.. సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ జిల్లాలో.. అదీ ఆయన అనుయాయుల కనుసన్నల్లో ఉండే యాలాల మండల కేంద్రంలోనే. ఇంత ప్రాధాన్యత ఉన్నా... ఇక్కడి తహసీల్దార్ ఆఫీసులోని ముఖ్య విభాగానికి సంబంధించి పనుల కోసం దరఖాస్తు చేసుకోవంటే సామాన్యులకు ముప్పతిప్పలు తప్పడం లేదు.

క్షేత్రస్థాయిలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఓ అధికారి పనితీరు వల్ల నానా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. సదరు అధికారికి ముడుపులు అందితే ఎంతటి పనైనా ఆగమేఘాల మీద చేసి పెడతారని, లేదంటే సవాలక్ష కొర్రీలు పెట్టి ముప్పతిప్పలు పెడుతున్నారని పలు గ్రామాల ప్రజ లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. భూముల పంచనామా పూర్తిచేసి ఫైళ్లు తహసీల్దార్ ముందుకు వెళ్లాలన్నా, కార్యాలయ సిబ్బందికి కూడా సమాచారం లేకుండా పనులు చక్కబెట్టాలన్నా ఈ కీలక అధికారి చేతులు తడపాల్సిందనేనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

ఇటీవల యాలాల పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న రూ. 4 లక్షల పైగా విలువ చేసే సుమారు 120 ట్రాక్టర్ల ఇసుకను బహిరంగ వేలం వేయకుండా రహస్యంగా అప్పజెప్పడం పలు అనుమానాలకు తెరలేపింది. గత రెండేళ్లుగా అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన ఈ ఇసుకను నిబంధనల ప్రకారం బహిరంగ ప్రకటన సర్క్యులర్ జారీ చేసి, ఎక్కువ కోట్ చేసిన వారికి అప్పగించాల్సి ఉండగా.. సదరు అధికారి అందుకు విరుద్ధంగా వ్యవహరించారని తెలుస్తోంది.

120 ట్రాక్టర్ల ఇసుకను కేవలం 60 ట్రాక్టర్లుగా నిర్ధారించి, ఎలాంటి బహిరంగ ప్రకటన లేకుండా రూ. 4 లక్షల విలువైన ఇసుకను కేవలం రూ. 36 వేలకే యాలాల గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి కట్టబెట్టారని స్థానికులు మీడియాకు వివరించారు. ఈ వ్యవహారానికి సంబంధించి కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్, సెక్షన్ అధికారికి కూడా ఎలాంటి సమాచారం లేదని తెలుస్తోంది.

కొడంగల్ శ్రీ వెంకటేశ్వర ఆలయ పునర్నిర్మాణం కోసం ఇసుకను కేటాయించే దైవకార్యం సాకుతో సదరు అధికారి భారీగా ముడుపులు తీసుకోవడమే కాకుండా, ఒక టిప్పర్ ఇసుకను పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్నారని విశ్వసనీయ సమాచారం. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడింది.

**అన్నీ ఆయనే చూస్తున్నారు : తహసీల్దార్**

ఈ విషయమై యాలాల తహశీల్దార్ గాయత్రిని వివరణ కోరగా, ఇసుక వేలం బాధ్యతను సదరు కీలక అధికారికి అప్పగించామని, ఈ వ్యవహారం అంతా ఆయనే చూసు కుంటున్నారని తెలిపారు. ఈ వ్యవహారంలో రాజకీయ నాయకుల జోక్యం ఉందని, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.

**కొంతమంది ఒత్తిడి వలనే తూతూ మంత్రంగా వేలం వేశాం**

మరోవైపు సదరు అధికారి వివరణ ఇస్తూ.. ఇసుక వేలం విషయంలో స్థానిక నేతలతో పాటు మరికొంత మంది ప్రముఖుల జోక్యం, తీవ్ర ఒత్తిడి ఉండడం వల్లే తూతూ మంత్రంగా వేలం వేసి కొడంగల్ ఆలయ పునర్నిర్మాణం కోసం తరలించామని వివరించారు. మీడియా ఈ వ్యవహారాన్ని తేలిగ్గా తీసుకోవాలని కూడా సలహా ఇచ్చారు.

**పాస్‌బుక్‌ల కోసం ఎకరాకు 2వేలు వసూలు చేసి కూడా..**

సదరు అధికారి అక్రమాల చిట్టా ఇంతటితో ఆగలేదు. గత రెండేళ్ల క్రితం గంగాసాగర్, రాస్నం గ్రామాలకు చెందిన రైతుల భూములను ఆన్లైన్ చేసి కొత్త పట్టా పాస్ బుక్‌లు ఇప్పిస్తానని ఎకరాకు రూ. 2 వేల చొప్పున రైతుల వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేసి, ఇప్పటికీ ఫైలు ముందుకు కదపకుండా కాలయాపన చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకు అనుకూలమైన తహసీల్దార్ వచ్చేవరకు ఓపిక పట్టాలని కాలయాపన చేస్తున్నట్లు సమాచారం.

**రైతుల నిస్సాహాయతను ఆసరా చేసుకుని..**

వివాదాస్పద సర్వే నంబర్ 38లో ఉన్న ఈ భూముల సమస్యను పరిష్కరించాలని రైతులు గతంలో మాజీ మంత్రి డాక్టర్ పి.మహేందర్రెడ్డిని, మాజీ ఎమ్మెల్యే రోహిత్రెడ్డిని, తాజా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిలతో పాటు అప్పటి కలెక్టర్లను కలిసి మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. చేసుకుని సదరు అధికారి ప్రధాన సూత్రధారిగా ఉంటూ సిబ్బంది ద్వారా భారీగా డబ్బులు వసూలు చేయించారని రైతులు ఆరోపిస్తున్నారు.

**పోలీసుల సాయంతో బెదిరింపులు**

అలాగే మండలంలో ఎక్కడ మట్టి, మొరం తరలించినా ఈ అధికారి బ్రోకర్ల సహాయంతో అక్కడ వాలిపోయి, పోలీసులను వాడుకుంటూ రైతులను భయపెట్టి వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేస్తాం : ప్రజా సంఘాల హెచ్చరిక**

ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదాయానికి నష్టం చేకూరుస్తూ, పలు భూవివాదాలు, ఇసుక, మట్టి తరలింపుల్లో అవినీతికి పాల్పడుతున్న సదరు కీలక అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్పలతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు గోపాల్రెడ్డి, లాలయ్య, శానప్ప, మహిపాల్ రెడ్డి, చంద్రయ్య, సత్తయ్య తదితరులు డిమాండ్ చేశారు.


ఈ అధికారిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని, లేదంటే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు.

# ప్రతి వర్గాన్ని కాంగ్రెస్ మోసం చేసింది

### ఏ ఎమ్మెల్యే గోడ దూకిన నెగ్గేది బిఆర్‌ఎస్సే

### ఎస్ఐఆర్ పట్ల పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలి

### శంషాబాద్ సమావేశంలో మాజీ మంత్రి కెటిఆర్





సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కెటిఆర్

**శంషాబాద్, జూన్21, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులోకి వచ్చాక పేదల బతుకులు అధ్వానంగా మారయని విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని మోసం చేసిందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పోవాలి ...బిఆర్ఎస్ రావాలని కోరుకుంటున్నారని మాజీ మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. శంషాబాద్ మండలంలోని జెడి ఫంక్షన్ హాల్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా మాజీ మంత్రి కెటిఆర్ హాజరై మాట్లాడారు...బిఆర్ఎస్ నాయకులు గట్టిగా ఉన్నతకాలం ఏ ఎమ్మెల్యే పార్టీ నుండి వెళ్లి పోయిన ఎంత పెద్ద నాయకులు గోడలు దూకిన రాజేంద్రనగర్‌లో మళ్లీ ఎగిరేది బిఆర్ఎస్ జెండానేనని అన్నారు. కాంగ్రెస్ అడ్డగోలు హామీ ఇచ్చి అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని కానీ అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయలేక ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే పెగులు తీసి మోడల వేసుకుంటాం ,గుడ్లు పికి గోల్లిలు అడుతా అటు ఒక సిఎం సోయి తప్పి మాట్లాడు తున్నాడని అన్నారు.

మరోపక్క ఉన్న హైదరాబాద్ సిటిని బాగా చేయకుండా ఫీచర్ సిటి అంటు తిరుగుతూ అడ్డగోలుగా భూములను పంచుకుం టున్నారన్నారు. అదేవిధంగా మూసి పేరుతో పేదల ఇళ్లు కూల్చి రోడ్డుపాలు చేస్తున్నారని గాంధీ పేరుతో రేవంత్ రెడ్డి చేస్తున్న విధ్వంసాన్ని చూస్తే మహాత్మాగాంధీ ఆత్మ కూడా ఘోషిస్తుందని అన్నారు.హైడ్రా పేరుతో పెదల ఇళ్లు కూలుస్తూ పెద్దలను వదలిపెడు తున్నారని మూటలు కట్టడం ఢిల్లికి పంపడం తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏం లేదని తీవ్ర విమర్శలు చేశారు.

**అసలైన ఓటర్లకు అన్యాయం జరగద్దు**

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఎస్ఐఆర్ పట్ల బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని ప్రతి బిఎల్ఓలు అసలైన ఓటరుకు న్యాయం జరిగేలా చూడాలని ఎమైన అభ్యతరం ఉంటే వెంటనే పార్టీ దృష్టికి తీసుకురావాలని అన్నారు.పార్టీ అప్పగించిన బిఎల్ఓలు వారి బూత్‌లో దొంగ ఓట్లకు అస్కరం లేకుండా చూడాలని ప్రతి ఓటు క్షణ్ణంగా పరిశీలించి న్యాయం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,కిషన్ రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,సురభివాణి దేవి,స్వామి గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కారీక్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

### 25న బాలాపూర్‌లో

## బొడ్రాయి ప్రతిష్ట

**సరూర్‌నగర్, జూన్ 21 ప్రభాతవార్త:** బాలాపూర్ గ్రామంలో ఈ నెల 25వ తేదీ నుండి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా జరిగే బొడ్రాయి పునః ప్రతిష్టా పనోత్సవాలకు హాజరుకావాలని ఉత్సవ కమిటీకి చెందిన పలువురు ముఖ్య నేతలు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయనను కలిసి బొడ్రాయి పండుగ ఆహ్వాన పత్రికను అందజేసారు.

రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీమా ఏజెంట్ల హక్కుల పరిరక్షణకు చట్టం అవసరం

**చిక్కడపల్లి, జూన్ 21 ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా ఉన్న జీవిత బీమా ఏజెంట్ల హక్కులు, సంక్షేమాన్ని పరిరక్షించేందుకు ఒక సమగ్ర చట్టం అవ సరమని, ఇందుకు తగిన చట్ట సవరణల కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉందని చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్, మాజీ సిఎల్ఐఏ చైర్మన్, అడ్వైజరీ కమిటీ సహచైర్మన్ కౌటికె విఠల్ అన్నారు. ఏజెంట్లకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఆదివారం భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య జాతీయ సర్వసభ్య సమావేశాలు ముగిసిన సందర్భంగా నూతనంగా ఎన్నికైన జాతీయ అధ్యక్షులు సతీందర్ సింగ్ కాలా, సెక్రటరీ జనరల్ ఎస్.బి. శ్రీనివాసచారి, ఉపాధ్యక్షులుగా సింగారపు శ్రీనివాస్ తదితరులను సత్కరించారు.



ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

## న్యూ సిటీ కాలనీలో జయశంకర్ విగ్రహానికి నివాళులు అర్పించిన రవీందర్ యాదవ్, బిఆర్ఎస్ శ్రేణులు

**షాద్‌నగర్, జూన్ 21, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ షాద్‌నగర్ ఆధ్వర్యంలో పట్టణంలోని న్యూ సిటీ కాలనీలో గల జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ పాల్గొని జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. జీవితాంతం తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన గొప్ప మేధావిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.

జయశంకర్ సార్ కలలు కన్న స్వయం సమృద్ధి తెలంగాణ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, మోహన్ నాయక్, పరుషురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



అమరుల స్థూపాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

## షాద్‌నగర్ తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఇదో మైలురాయి

**షాద్‌నగర్, జూన్ 21, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ అమరుల స్థూప పనులను స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆదివారం పరిశీలించారు. షాద్‌నగర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో నిర్మిస్తున్న ఈ స్థూప నిర్మాణ పనులను తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిపై ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేస్తూ, మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన అదనపు ఏర్పాట్లపై నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలకు గుర్తుగా నిర్మిస్తున్న ఈ స్థూపం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి, ఉద్యమకారుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. నియోజకవర్గ చరిత్రలో ఈ స్మారకం చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. వచ్చే ఆదివారం తెలంగాణ అమరుల స్థూపాన్ని ప్రారంభించనున్నట్లు జేఏసీ నాయకులు మూల జనార్ధన్, తిప్పిశెట్టి కరుణాకర్ ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డితో ఎమ్మెల్యే చర్చించారు. స్థూప నిర్మాణానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వెంకటరామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

## ప్రొఫెసర్ జయశంకర్ కలగన్నది "లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్"

**షాద్‌నగర్, జూన్ 21, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో తెలంగాణ సృష్టికర్త, జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు తాలూకా జేఏసీ అధ్యక్షుడు మూల జనార్ధన్, మార్కెట్ డైరెక్టర్ టి. కరుణాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు, తెలంగాణ ఉద్యమకారులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తదితరులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యాలను సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు. షాద్‌నగర్ నియోజక వర్గానికి కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ రూపంలో సాగు, తాగునీరు అంద బోతోందని తెలిపారు. త్వరలోనే భూసేకరణ కార్యక్రమం ప్రారంభమవుతుందని, సుమారు 300 ఎకరాల వరకు షాద్‌నగర్ నియోజకవర్గంలో భూములు సేకరించనున్నట్లు చెప్పారు. పరిగి నియోజకవర్గంలో మరింత విస్తృతంగా భూసేకరణ జరుగుతుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ప్రాంత అభివృద్ధి, వ్యవసాయ మనుగడకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, రైతులు భూసేకరణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సీనియర్ జర్నలిస్టులు కెపి, నరసింహారెడ్డి, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్‌రాంరెడ్డి, పట్టణ సీనియర్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, కౌన్సిలర్లు ,జేఏసీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

**జిల్లెడు చౌదరి గూడెం, జూన్ 21, ప్రభాతవార్త :** జిల్లేడు చౌదరి గూడెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన తెలంగాణ ఉద్యమం కోసం చేసిన పోరాటాన్ని పలువురు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ హాఫీజ్, పడకటి వెంకటేష్, కొండి యాదయ్య, మనయ్యా, అక్రమ్, , మల్ల రెడ్డి, వడ్ల శ్రీనివాస్ చారీ ,లీదీ జెబ్బర్ ,మైపాల్ రెడ్డి , నరసింహులు , శివరాజు ,రవిరాల జంగిరి, లీదీ అజిమిర్, మాన్య నాయక్,చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు,



కాచవాని సింగారంలో తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ వర్ధంతి సందర్భంగా కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి తదితరులు.

## కాచవాని సింగారంలో తెలంగాణ సిద్ధాంత కర్త వర్ధంతి

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 21,ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయ శంకర్ సార్‌యని కాచవాని సింగారం మాజీ సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి అన్నారు. పోచారం డివిజన్ కాచవాని సింగారంలో జయశంకర్ వర్ధం తి సందర్భంగా కాంస్య విగ్ర హానికి స్థానిక నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు జయశంకర్ చేసిన సేవలను, త్యాగాలను నేతలు కొనియడారు. ఈ కార్యక్రమంలో కిన్నెర రవికుమార్, ఎం మనోజ్‌కుమార్, రాంరెడ్డి, వర్కల రాజు, చుంచు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల, యువజన, విద్యార్థి సంఘాల సభ్యులు

## రైల్వేవంతెన పూర్తి చేసేందుకు నిరసన కార్యాచరణ

**ఘట్‌కేసర్, జూన్ 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెన పూర్తి చేసేందుకు అధికారులు, కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకురావడానికి కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ఘట్‌కేసర్ రైల్వేవంతెన కింద ఆదివారం మాజీ ఎంపిటిసి సభ్యులు నందం గణేశ్ ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా ఆర్‌ఓబి పనులు వేగవంతం చేయాలని సమావేశం నిర్వహించారు.

మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, జేఏసి సభ్యులు, కుల, యువజన సంఘాల సభ్యులు హాజరై మాట్లాడారు. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ఆర్‌ఓబి నిర్మాణం గత 13 ఏళ్లుగా నత్తనడకన జరుగుతుందని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వంతెన బిల్లు దాదాపు రూ.4 కోట్లు ఘట్‌కేసర్ ప్రజల పోరాట ఫలితంగా ప్రభుత్వం కాంట్రాక్టర్‌కు చెల్లించిందని తెలిపారు. బిల్లులు చెలించినప్పటికి వంతెన మిగితా పనులు వేగవంతం చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వంతెన పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టకుంటే రానున్న రోజుల్లో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని

రైల్వేగేటు వద్ద పట్టాలు దాటుతున్న విద్యార్థులు, ప్రజలకు ఇబ్బంది కల్గకుండా ప్రభుత్వం వాలీంటర్లను ఏర్పాటు చేయాలని, ఆర్‌అండ్‌బి అధికారులు యుద్ధప్రాతిపదికన వంతెన పనులను నిత్యం పర్యవేక్షించి పెండింగ్ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

గవర్నర్, ముఖ్యమంత్రి, ఆర్‌అండ్‌బి అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేయాలని, స్పందించకుంటే జాతీయరహదారి దిగ్బంధనం, అధికారిక కార్యక్రమాల బహిష్కరణ, ఎంఎంసి ఎన్నికల బహిష్కరణ చేయాలని పేర్కొన్నారు.

ఈసమావేశంలో మాజీ ఎంపిపి బండారి శ్రీనివాసుగౌడ్, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, న్యాయవాదులు కొమ్మిడి రాఘవరెడ్డి, అంకం సురేశ్‌యాదవ్, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, రేసు లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, గౌడ సంఘం అధ్యక్షులు మదనగిరి సురేశ్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, సోమసాని రమేశ్, ఎబివిపి రాష్ట్ర నాయకులు అంకం శ్యామ్‌కిరణ్, నాయకులు బర్ల అంజనేయులు, బచ్చు ప్రమోద్‌గుప్తా, బచ్చు నగేశ్‌గుప్తా, అబ్దుల్‌అజీజ్, బండ్లగూడెం కిషోర్‌కుమార్‌గౌడ్, గుండ్ల రామతీర్థ, పసుపునూరి చంద్రశేఖర్‌గుప్తా, పాటి మహిపాల్‌రెడ్డి, ఖలీల్‌అక్రమ్, బర్ల కిష్టయ్య, పుల్లయ్య, వీరేశ్, దీపక్, శరత్, మ్యాగాని నర్సింగ్‌రావు, సలీం, ఉదయ్య, శివ, కేఫా, నసీరుద్దీన్, జాంకిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్‌లో రైతులకు ఉచిత విత్తనాల పంపిణీ

-నేడు ఉదయం 9 గంటలకు పీఎసీఎస్ కార్యాలయంలో పంపిణీ
-రైతుల పట్టాదారు పాస్‌బుక్,ఆధార్‌తో రావాలని ఏఓ సూచన

**దౌల్తాబాద్,జూన్ 21,ప్రభాతవార్త:**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్'(పప్పుధాన్యాల్లో స్వయం సమృద్ధి) పథకం కింద దౌల్తాబాద్ మండలంలోని రైతులకు పప్పుధాన్యాల విత్తనాలను 100% సబ్సీడీపై ఉచితంగా అందించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి జి.తులసి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంధర్భంగా ఏఓ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కోటాలో భాగంగా దౌల్తాబాద్ మండలానికి 1000 కందుల(రెడ్ గ్రాం) మినీకిట్లు,200 పెసర్ల(గ్రీన్ గ్రాం) మినీకిట్లను కేటాయించినట్లు తెలిపారు.ఒక్కో మినీకిట్ 4 కిలోల బరువు కలిగి ఉంటుందని,వీటితో పాటు రైజోబియం కల్చర్‌ను కూడా రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ విత్తనాలను ఇప్పటికే మండలంలోని సంబంధిత ఏఈఓ క్లస్టర్లకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమం జూన్ 22-2026(సోమవారం) ఉదయం 9:00 గంటలకు దౌల్తాబాద్ పీఏసీఎస్ ప్రాంగణంలో నిర్వహించబడుతుందని విత్తనాలు అవసరమైన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు జిరాక్స్ కాఫీలను స్వయంగా వెంట తీసుకురావాలని మండల వ్యవసాయ అధికారి జి.తులసి సూచించారు.

## రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి

**ఘట్‌కెసర్, జూన్ 21, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను కాపాడటంతో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని రాయరావుపేట ఉపసర్పంచ్ యర్కల శివనాగరాజ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 271వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాయ రావుపేట్ ఉపసర్పంచ్ యర్కల శివనాగ రాజ్‌గౌడ్, వార్డు సభ్యులు వై.ప్రకాష్, ఆర్.ఆనంద్‌లు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. పిబిఐ మేడ్చల్ మల్కాజ్‌గిరి సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివనాగరాజ్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య విలువలు పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతివారం భారత రాజ్యాంగ పీఠికపై ప్రమాణం చేయించడం భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకువెళ్లడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ 60 దేశాల రాజ్యాంగాలను చదివి భారతదేశ వర్ణ వ్యవస్థని, కులవ్యవస్థను దృష్టిలో పెట్టుకొని దేశ స్థితిగతుల కారణంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. అనంతరం రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహు మహారాజ్ 152వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించి సాహు జీవితచరిత్రను అరుణ్‌కుమార్ వివరించారు.



అంబేద్కర్‌కు నివాళులు అర్పించి మాట్లాడుతున్న శివనాగరాజ్‌గౌడ్,

## గట్టు ఇప్పలపల్లిలో నేడు యూనియన్ బ్యాంకు ప్రారంభోత్సవం

**తలకొండపల్లి, జూన్ 21, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో నూతనంగా యూనియన్ బ్యాంకు ను ప్రారంభిస్తున్నారు. తలకొండపల్లి మండలంలో అతిపెద్ద గ్రామాలలో ఒకటైన గట్టి ఇప్పల పల్లికి గత కొన్ని సంవత్సరాలుగా బ్యాంకు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు పలువురు అధికారులను నాయకులను కోరారు. ఇటీవల గ్రామానికి ఇటీవల గ్రామానికి యూనియన్ బ్యాంక్ మంజూరు కావడంతో నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరపనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు డేవిడ్ రేన్ రెడ్డిలు తెలిపారు.




నూతనంగా ప్రారంభం కానున్న యూనియన్ బ్యాంక్

# దొరకని ఎరువులు, కరెంటు కష్టాలు!

అయోమయంలో అన్నదాతలు.. పట్టించుకోని ప్రభుత్వం!
టిఆర్ఎస్ నాయకుల ధ్వజం

**కొందుర్గు ,జూన్ 21, ప్రభాతవార్త :** సరైన సమయానికి కరెంటు రాకపోవడం, పంటల సాగుకు సరిపడు ఎరువుల బస్తాలు దొరకకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు.

ఆదివారం నాడు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా స్థానిక తెలంగాణ భవనములో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎలిగంటి శ్రీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం చేసిన కృషిని, త్యాగాన్ని గుర్తు చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్ మాట్లాడుతూ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆరు నెలలు గడవకముందే వ్యవసాయ రంగానికి ఉచితంగా నాణ్యమైన కరెంటు అందించారని కొనియాడారు. నేడు రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో అయోమయం పరిస్థితి అని దాంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పంటల సేద్యానికి అవసరమయ్యే ఎరువుల బస్తాల కోసం రాష్ట్ర ప్రభుత్వం యాప్ తేవడం వలన యాప్‌లో బస్తాలు కేటాయించిన, షాపుల్లో మాత్రం ఎరువుల బస్తాలు నిలువ ఉండటం లేదని, రైతులు ఎరువుల బస్తాలకు కోసం రైతులు హరిగోస పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వ్యవసాయ రంగానికి సరిపడు నాణ్యమైన కరెంటు సప్లై చేయాలని, అలాగే యాప్ ద్వారా ఎరువుల బస్తాల బుకింగ్ పద్ధతిని రద్దుచేసి దుకాణాల ద్వారా రైతులకు సరిపడు ఎరువులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 420 హామీలు, ఆరు గ్యారెంటీ ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు పరచడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజాపాలన అంటూ ప్రగల్బాలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక్కడ ఉన్నప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని పెద్దన్న అంటూ సంబోధించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లినప్పుడు మాత్రం రాష్ట్ర అభివృద్ధి గురించి ఎందుకు అడగరని ఆయన ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలు ఈ పరిపాలన పట్ల విసుగు చెందారని ఎన్నికలు ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఎదిరా రామకృష్ణ అన్నారు. దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్ కలలు కన్నా పరిపాలన రాష్ట్రంలో జరగడంలేదని ఓయూ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు రామగళ్ళ సుందర్ ఆరోపించారు.



ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ చౌడవరం ప్రభాకర్,పార్టీ నాయకులు ఎ. మానయ్య,జగదీశ్వర్ గౌడ్, పోతురాజు గోపాల్, రెడ్డి నరసింహులు, నందులాల్, కే యాదగిరి, కుమ్మరి బాలరాజు, అన్నారం రవీందర్ గౌడ్, అబ్దుల్ కలాం, కాశ మల్లయ్య, మక్తల యాదయ్య, నల్లమోని శంకర్, నాగం కృష్ణయ్య, సలావత్ లక్ష్మణ్ నాయక్, గూడెం భీమయ్య, సచిన్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

సిమెంట్ అందజేస్తున్న నాయకులు

## నిర్మాణానికి సిమెంట్ పంపిణీ

**తలకొండపల్లి జూన్ 21, ప్రభాతవార్త:**




తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల జంగయ్య అనే వ్యక్తి ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ నుంచి ఉచితంగా సిమెంటును పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ లలిత జోతయ్య ల ఆధ్వర్యంలో అతని ఇంటికి అవసరమాగు సిమెంట్ అదేశారు. ఆర్థిక స్తోమత లేకపోవడంతో నిరుపేదవాడైన పెరుమళ్ళ జంగయ్య తమ ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేయడంతో అతనికి అవసరమాకు సిమెంట్ అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జోతయ్య ఉపసర్పంచ్ కోటేశ్వర్ నాయకులు మల్లేష్, పాండు తదితరులు ఉన్నారు.



## అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మిస్తా

**తలకొండపల్లి జూన్ 21, ప్రభాతవార్త:**
తలకొండపల్లి మండల కేంద్రంలో నీ పలు కాలనీలను గ్రామ సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలోని ఆరో వార్డులో డ్రైనేజీ మురుగునీటి సమస్యలతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం మురుగునీటితో అపరిశుభ్రంగా ఉండడంతో కాలనీవాసులు అనారోగ్యానికి గురై ప్రమాదం కాలనీవాసులు అనారోగ్యానికి గురై ప్రమాదం ఉందని ఉందని తెలుసుకుని కాలనీలో మురుగునీటి కోసం అండర్ డ్రైనేజీని కోసం అండర్ డ్రైనేజీని నిర్మింప చేస్తానని నిర్మించి మురుగునీటి లేకుండా చూస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రైతు కన్నీటికి కాంగ్రెస్ అండ..

పశువుల మృతి ఘటనపై ఆగ్రహం

**కొత్తూరు, జూన్ 21, ప్రభాతవార్త:**
కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో చోటుచేసుకున్న పశువుల మృతి ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించిందని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఉపాధ్యక్షుడు స్థానిక నాయకులతో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించిన ఆయన, బాధిత రైతు బండారి రఘునందన్‌ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు రఘునందన్‌కు చెందిన ఎనిమిది ఆవులు, ఒక దూడ మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం పశువుల మేతలో యూరియా కలవడం వల్ల ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోందన్నారు. ఘటనపై అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి అసలు కారణాలను వెలికితీయాలని, నిరక్ష ్యం లేదా కుట్రకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనతో రైతు కుటుంబానికి లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం బాధిత కుటుంబానికి తగిన సహాయం అందించి అండగా నిలవాలని కోరారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్, నాయకులు పీర్లగూడ మహేష్ గౌడ్, భరత్ గౌడ్, చిల్కమర్రి నరసింహ, డీలర్ నరసింహ, కుమ్మరి లక్ష్మయ్య, శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత రైతును పరామర్శిస్తున్న కాంగ్రెస్ నేతలు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**కేశంపేట, జూన్ 21, ప్రభాత వార్త:**
కేశంపేట మండల పరిధిలోని వేములనర్వ గ్రామానికి చెందిన శ్యామల సాయికిరణ్ శుక్రవారం శ్రీశైలం వెళుతుండగా మన్ననూరు సమీపంలో సాయికిరణ్ వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో సాయికిరణ్ ఆసుపత్రికి తరలిస్తున్న తరుణంలో మార్గమధ్యంలో మృతి చెందాడు విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ పల్లె ముని సువర్ణ నర్సింలు ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ హత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు చిర్ర చంద్రయ్య, మల్లేష్ గ్రామస్తులు మనోహర్గౌడ్, చిర్ర శ్రీను, ఆనంద్ రెడ్డి, చిర్ర రాజు, కటికి రమేష్, కటిక యాదయ్య, జరుపుల నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

